తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, జనవరి 20, 2025 | సంపుటి-1 సంచిక-39 పేజీలు - 09
The Largest Readers Local Digital

# మెదక్ జిల్లా భౌగోళిక స్వరూపం మారేనా?




## పునర్విభజనలో తీరని నష్టం

- పునర్విభజనలో తీరని నష్టం
- బలవంతంగా ఇతర జిల్లాలో కలిపిన మండలాలు
- జిల్లాలో ఐదు నియోజకవర్గాలు సాధ్యమేనా ?
- తెరపైకి కొత్త మండలాల డిమాండ్
- మెదక్ జిల్లా ప్రజల కోరిక నెరవేరేనా ?
- జిల్లా కొత్త స్వరూపంపై మరో ఉద్యమం ?
- మెదక్ జిల్లాపై సిరి అందిస్తున్న స్పెషల్ ఫోకస్




మెదక్ జిల్లా ఏర్పాటుకు ముందు దశాబ్దంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయి. జిల్లా కేంద్రం కల నెరవేరినప్పటికీ జిల్లా ప్రజల మనసులో మాత్రం వెలతి కొట్టుమిట్టాడుతుంది. ఉమ్మడి మెదక్ జిల్లాను మూడు జిల్లాలుగా విభజించారు. మొదటినుంచి జిల్లా పేరు మెదక్ ఉన్నా ప్రధాన కార్యాలయాలు సంగారెడ్డిలో ఉండడం, హైదరాబాద్‌కు సమీపంలో ఉన్నందున ఆర్థికంగా, సామాజికంగా ఈ ప్రాంతం బలంగా మారింది. అలాగే సిద్దిపేట జిల్లాగా ఏర్పడిన తర్వాత రాజకీయ ప్రాబల్యంతో అన్ని రంగాల్లో సిద్ధిపేటను అభివృద్ధి చేశారు. ఎటొచ్చి మెదక్ జిల్లా మాత్రం నేటికీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉందనే చెప్పొచ్చు. జిల్లాను విభజన చేసినప్పుడు జరిగిన పొరపాట్లే ఇందుకు కారణం. వ్యాపారంగా, ఆర్థికంగా బలంగా ఉన్న మండలాలు ఏవీ మెదక్ జిల్లాలో లేకపోవడం, జిల్లా వ్యాప్తంగా వ్యవసాయాధారిత ప్రాంతాలే ఉండడం వల్ల జిల్లా ఏర్పడి దశాబ్దం దాటినా ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇప్పుడు ఈ ప్రస్తావన ఎందుకంటే 2026 వరకు నియోజకవర్గాల పునర్విభజన చేపట్టే అవకాశం ఉన్నందున మెదక్ జిల్లా భౌగోళిక పరిస్థితులు మారుతాయా అనేది జిల్లా ప్రజల్లో మెదులుతున్న ప్రశ్న. అదే ప్రశ్న బలపడి జిల్లా స్వరూపాన్ని మార్చేందుకు నాంది పలికేలా కృషి జరుగుతుందని ఉద్యమకారులు, ఉద్యోగులు, జిల్లావాసులు కోరుకుంటున్నారు. అందులో భాగంగానే సిరి దినపత్రిక మెదక్ జిల్లా బౌగోళిక మార్పుపై అందిస్తున్న ప్రత్యేక కథనం...

- (ప్రత్యేక ప్రతినిధి-సిరన్యూస్)

వివరాలు 2లో





# ఆపన్నులకు అండాదండా!

## సేవే తన మార్గం..సాయం అతని నైజం

- దైవంపై భక్తి...దేవాలయాలకు చేయూత
- ఆపదలో ఉన్న వారికి నేనున్నాఅంటూ భరోసా
- నిరుపేద పెళ్లిళ్లకు ఆర్థిక సాయం
- తాత అంజయ్యగుప్త అడుగుజాడల్లో పయనం
- మానవత్వం మెండుగా...రాజకీయ నేతగా ఎదిగిన వ్యక్తి
- శివంపేట తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తాపై సిరి అందిస్తున్న స్పెషల్ స్టోరీ

పబ్బ మహేశ్ గుప్త పేరు తెలియని జిల్లావాసులు ఉండరు..రాజకీయ నేతగా.. ఆధ్యాత్మిక వేత్తగా..ఆపన్నులకు అండగా...సామాజిక సేవలో నిరంతరం తరిస్తూ ప్రజల మనసులు గెలుచుకున్న నేతగా పేరుపొందారు. నిరుపేదల కుటుంబాల పెళ్లిళ్లకు పెద్దన్నగా ఆర్థిక సహాయం చేయడం..ఆపదలో ఉన్న వారికి ఆసన్నహస్తం అందించడం ఆయనకు పరిపాటి. జడ్పీటీసీగా మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి రాజకీయ నేతగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. శివంపేట తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తాపై సిరి దినపత్రిక అందిస్తున్న స్పెషల్ స్టోరీ...

(శివంపేట-సిరిన్యూస్)

వివరాలు 3లో

# తండాల్లో మెరుగైన వసతులు కల్పిస్తాం

- విద్య ,వైద్యం,ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే లక్ష్యం
- గౌరవెల్లి, గండిపల్లి పూర్తి చేసి సాగునీరు అందిస్తాం
- గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం
- అక్కన్న పేటలో ప్రతి తండా కి రోడ్డు , మంచి నీటి నల్లా కనెక్షన్ల కనెక్టివిటీ పూర్తి చేస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

9





# పనుల్లో నాణ్యత పాటించాలి

- నాసిరకం పనులు చేపడితేకఠిన చర్యలు
- వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నాయి
- విద్యార్థులు మరింత శ్రద్ధగా చదువుకోవాలి
- టీచర్లు ఎక్కువసేపు పిల్లలతో ఉండాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

8

# తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న


- రజాకర్లపై తిరగబడి పేదల ఆకలి తీర్చిన యోధుడు
- ఆయన స్ఫూర్తితో ముందుకు కదులుదాం: నీలం మధు ముదిరాజ్
- మీర్ పెట్ లో పార్టీలకతీతంగా ఘనంగా పండగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ..

8



# మెదక్ జిల్లా భౌగోళిక స్వరూపం మారేనా?

## పునర్విభజనలో తీరని నష్టం



- బలవంతంగా ఇతర జిల్లాలో కలిపిన మండలాలు
- జిల్లాలో ఐదు నియోజకవర్గాలు సాధ్యమేనా ?
- తెరపైకి కొత్త మండలాల డిమాండ్
- మెదక్ జిల్లా ప్రజల కోరిక నెరవేరేనా ?
- జిల్లా కొత్త స్వరూపంపై మరో ఉద్యమం ?
- మెదక్ జిల్లాపై సిరి అందిస్తున్న స్పెషల్ ఫోకస్

(ప్రత్యేక ప్రతినిధి - సిరన్యూస్) జిల్లాల పునర్విభజనలో జరిగిన నష్టాన్ని తిరిగి సాధించుకునేందుకు అడుగులు పడుతున్నాయి. బలవంతం గా ఇతర జిల్లాలో కలిపిన మండలాలు తిరిగి మెదక్ జిల్లాలో కలిసేలా, జిల్లాలో ఐదు నియోజకవర్గాలు సాధ్యమేనా? కొత్త మండలాలు డిమాండ్ సాధ్యమేనా? నాగిరెడ్డి పేట్ మండలం, గుమ్మడిదల మండలం మెదక్ జిల్లాలో అవకాశం ఉన్నా బలవంతంగా ప్రజాభిప్రాయంకు వ్యతిరేకంగా నాగిరెడ్డి పేట మండలాన్ని కామారెడ్డి జిల్లా లో కలిపిన విషయం తెలిసిందే. దీనిపై అప్పటి ప్రభుత్వంకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిరసనలు జరిగాయి, మాల్తుమ్మెద గ్రామానికి చెందిన డప్పు రాజు ఆత్మ హత్య, 12 మంది యువకులు పోచారం డ్యాంలో దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసి 8 రోజుల పాటు మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. నాగిరెడ్డిపేట మండల వాసుల ప్రధాన డిమాండ్ అ మండలం మెదక్ జిల్లాలో కలపాలని. మెదక్ 16 కి మీ దూరం ఉండగా, కామారెడ్డి 60 కి మీ దూరంలో కలపడం ఏమిటి అని వారి ప్రశ్న? అలాగే గుమ్మడిదల మండలం జిన్నారం నుండి వేరు చేసి మెదక్ లో కలపాలని చేసినా కొంతమంది అధికారులు, రాజకీయ నాయకుల పెద్దల ఒత్తిడితో మళ్ళీ సంగారెడ్డి జిల్లాలో కలిపారు, కాని గుమ్మడిదల జాతీయ రహదారి ప్రోటోకాల్ లో ఉన్నది. అటు పక్కన మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా, ఇటు పక్కన నర్సాపూర్ మెదక్ జిల్లా, ఈ కొద్దిపాటి కోసం సంగారెడ్డి జిల్లా యంత్రాంగం ప్రోటోకాల్ లో సమస్యలు ఎదుర్కొంటుంది. ఈ గుమ్మడిదల మండలం అన్ని రకాలుగా మెదక్ జిల్లాలోనే కలవడం సులభం.

### కొత్త నియోజకవర్గాలు, మండలాల డిమాండ్...

పాపన్నపేటలో కొత్తపల్లి, నాగిరెడ్డిపేట్ మండలంలో పెద్దారెడ్డి, తాండూర్ అలాగే హత్నూర మండలంలో తడాకంపేట్, చింతల్ చెరువు డిమాండ్‌లో ఉన్నాయి. నియోజకవర్గాల విషయానికి వస్తే మెదక్, నర్సాపూర్ ప్రస్తుతం ఉండగా కొత్త గా రామాయంపేట, తూప్రాన్, అల్లాదుర్గ్ లేదా పెద్ద శంకరంపేట్ నియోజకవర్గాలు తెరమీదికి వస్తున్నాయి. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలను చేయాలని నాయకులు, మేధావులు ప్రయత్నిస్తున్నారు. ఇలావుండగా పాపన్నపేట మండలంలో కొత్తపల్లి నూతన మండలంగా 2000 సంవత్సరంలో అప్పటి కరణం రాంచంద్రరావు గెజిట్ చేయించారు. ఆయన మృతి చెందాక ప్రతిపాదన మూలనపడింది. 2022 లో మళ్ళీ తేరపైకి వచ్చింది, కొత్తపల్లి లక్ష్మినగర్ గా, లక్ష్మి నగర్ లో భూమి సేకరణ కూడ చేశారు. కాని పాపన్నపేట ప్రాంతం నుండి వ్యతిరేకత మొదలయింది. ఏడుపాయల దేవస్థానంపై పాపన్నపేట పట్టు పోతుందని, వన దుర్గమ్మ ఏడుమ కాలువ పరివాహక ప్రాంతం మొత్తం కొత్తపల్లి లక్ష్మినగర్ ప్రాంతంలోకి వస్తుందన్న వ్యతిరేకం వల్ల వచ్చే ఎన్నికల్లో ప్రభావం పడుతుంది అని భావించి అప్పటి ఎమ్మెల్యే పద్మ దేవేందేర్ రెడ్డి 2022 లో కొత్తగా ప్రకటించిన 6 మండలాల్లో కొత్తపల్లి తొలగించి ఐదుమాత్రమే ప్రకటించారు. ఇక వేలూరు -నాచారం, నర్సంపల్లి నాచారం విషయంలో 2016 కొత్త జిల్లాల ప్రకటనలో వారు మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలో కలపాలని ఉద్యమాలు, ధర్నాలు చేశారు. నర్సంపల్లిని తూప్రాన్ మండలంలో కలిపారు, కాని అక్కడ వేలూరు - నాచారం మండలం గట్టి డిమాండ్. అ మండలన్ని మెదక్ జిల్లా తూప్రాన్ లో కలపాలని కోరుకున్నట్టు తెలుస్తుంది, 2018 లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్లారెడ్డి సభలో నాగిరెడ్డి పేట్ మండలం వాళ్ళు మెదక్ జిల్లాను కోరుకుంటున్నారని, అలాగే కొత్త మండలం కూడా ఒకటి అవసరం ఉందని, అది తండూర్ లేదా పెద్దరెడ్డి మండలం కావాలని. అది కార్యరూపం దాల్చలేదు. ఎల్లారెడ్డి మండలంలోని మాచపూర్, బ్రాహ్మణపల్లి, జంగమయిపల్లి ప్రజలు కూడ మెదక్ జిల్లా కే మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తుంది, హత్నూర మండలంలో తెహెరఖాన్ పేట్ -చింతల్ చెరువు మండలం డిమాండ్‌లో ఉంది. కాని 2022 హత్నూర మండల సర్వసభ్య సమావేశంలో హత్నూర మండలం మొత్తం మెదక్ జిల్లాలో కలపాలని 17 మంది ఎంపీటీసీలు, 38 గ్రామ పంచాయతీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అ తీర్మానం అప్పటి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్యమంత్రికి, సంబంధిత అధికారులకు అందజేసినట్టు తెలిసింది. కాని హత్నూర మొత్తం మెదక్ జిల్లాలో కలుపుతారా లేక మరొక మండలం చేసి, హత్నూర మెదక్ జిల్లాల్, తహీరఖాన్ పేట్ - చింతలచెరువును సంగారెడ్డి జిల్లాలో కాలుపుతారా ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు, అలాగే కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలనికి చెందిన కొండాపూర్, కొండాపూర్ తండా, ఎల్లారెడ్డిపల్లి గుండారం, సిద్దాపూర్ గ్రామాలు మెదక్ జిల్లా పై ఆసక్తి చూపుతున్నారు, ఆయా గ్రామాలు మెదక్ సమీపంలో ఉండగా కామారెడ్డి జిల్లా లో ఉన్నాయి. ఒకవేళ కొత్త నియోజకవర్గాలు ఏర్పడితే మెదక్ నియోజకవర్గంలో మెదక్ మండలం, హావేళీ ఘనపూర్, పాపన్నపేట, కొల్చారం నాగిరెడ్డిపేట్ మండలాలు.. రామాయం పేట్ నియోజకవర్గంలో రామాయంపేట పట్టణం, మండలం, నిజాంపేట్, చిన్నశంకరంపేట్, నార్సింగి, చేగుంట మండలాలు.. తూప్రాన్ నియోజకవర్గంలో తూప్రాన్ పట్టణం మండలం, మనోహరబాద్, మసాయిపేట, వెల్దుర్తి, నాచారం చేలూరు మండలాలుగా, నర్సాపూర్ నియోజకవర్గంలో నర్సాపూర్ పట్టణం మండలం, శివ్వంపేట, కౌడిపల్లి, చిల్పిచేడ్, హత్నూర, గుమ్మడిదల మండలాలు.., పెద్ద శంకరంపేట లేదా అల్లాదుర్గ్ నియోజకవర్గమైతే అల్లాదుర్గ్, పెద్దశంకరంపేట్, రేగోడ్, టేక్మాల్ మండలలు ఉండే అవకాశం ఉంది.




### ఎమ్మెల్యేపైనే ఆశలు

రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం, మెదక్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా మైనంపల్లి రోహిత్‌రావు అధికారంలో ఉన్నందున జిల్లా ప్రజల ఆశలు వారిపైనే పెట్టుకున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులతో సన్నిహితంగా ఉండే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే రోహిత్‌రావు కొత్త మండలాలతో పాటు జిల్లా భౌగోళిక స్వరూపాన్ని మార్చాల్సిన అవసరం ఉందనే ప్రతిపాదనలు వస్తున్నాయి. రాష్ట్రంలోనే మెదక్‌ను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఐదు నియోజకవర్గాల ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### కొత్త కోర్టుల ఏర్పాటు...

భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని రెవిన్యూ డివిజన్ లు, సబ్ కోర్ట్ లు ఇచ్చారు, మెదక్ జిల్లా లో నర్సాపూర్, తూప్రాన్ కు రెవిన్యూ డివిజన్ కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో ప్రకటించారు. అలాగే ఈ మధ్య ఎన్నికల ముందర రామాయంపేట కూడ రెవిన్యూ డివిజన్ ప్రకటించారు, సబ్ కోర్ట్ లు నర్సాపూర్ ఉండగా, అల్లాదుర్గంలో గత ఆగస్టు నెలలో హై కోర్ట్ జడ్జి ప్రారంభించిన సంగతి తెలిసిందే, తూప్రాన్ సబ్ కోర్ట్ మంజూరైనప్పటికీ ఇంకా ప్రారంభం కాలేదు, రామాయంపేట కూడ సబ్ కోర్ట్ కోసం అక్కడి నాయకులు స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు సహకారంతో విశ్వ ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.



ఉమ్మడి శివంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పబ్బ రమేష్ గుప్తా పనిచేసిన కాలంలో గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు చేశారు. అప్పుడు తన తండ్రి అడుగుజాడలలో ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయ ప్రస్తావన ప్రారంభం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో శివంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా పనిచేశారు. ఆ సమయంలో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రశంసలు పొందారు. టిఆర్ఎస్ పార్టీ పెద్దలు మహేష్ గుప్తా శివంపేట మండలంలో చేసిన సేవా కార్యక్రమాలు గుర్తించి శివపేట మండల జడ్పీటీసీ టికెట్ ఇవ్వడం జరిగింది. శివంపేట జడ్పీటీసీగా తెలంగాణలో రెండవ అత్యధిక మెజార్టీ సాధించారు. అప్పటి సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు మన్ననలు పొందారు. అంతేగాకుండా మహేష్ గుప్తాకు బీఆర్ఎస్ అధిష్టానం మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది.

-(శివంపేట-సిరిన్యూస్)



# ఆపన్నులకు అండాదండా!

## సేవే తన మార్గం..సాయం అతని నైజం

- దైవంపై భక్తి...దేవాలయాలకు చేయూత
- ఆపదలో ఉన్న వారికి నేనున్నాఅంటూ భరోసా
- నిరుపేద పెళ్లిళ్లకు ఆర్థిక సాయం
- తాత అంజయ్యగుప్త అడుగుజాడల్లో పయనం
- మానవత్వం మెండుగా...రాజకీయ నేతగా ఎదిగిన వ్యక్తి
- శివంపేట తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తాపై సిరి అందిస్తున్న స్పెషల్ స్టోరీ

### ఎన్నికల్లో కీలక పాత్ర

ప్రస్తుత నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, రెండు పర్యాయాలు గెలిచిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గెలవడానికి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి కార్యకర్తల కుటుంబాలతో కలిసి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ అన్నా అని పిలవగానే పలికే నేతగా గుర్తింపు పొందారు.



### సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు

పబ్బ మహేశ్ గుప్తా సేవా కార్యక్రమాలే కాకుండా అభివృద్ధి పనులకు తన సొంత నిధులను వెచ్చించారు. శివంపేట మండలంలో చిల్డ్రన్ పార్కును సుమారు రూ.2 లక్షలతో ఏర్పాటు చేశారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, బాక్సులు, పెన్నులు, విద్యార్థులకు కులం ఆదాయం సర్టిఫికెట్స్ ఇప్పించారు. గతంలో శివంపేట మండలంలోని విద్యార్థులకు గ్రామాల నుంచి తాలూకా కేంద్రానికి సుమారు రెండు వేల మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించారు. తన జన్మదినం సందర్భంగా పేద విద్యార్థినులకు, వికలాంగులకు సైకిళ్లు పంపిణీ చేశారు. శివంపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాంబండ పాఠశాలలో లాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. శివంపేట్ మండలంలోని తన సొంత నిధులతో సుమారు అన్ని గ్రామ పంచాయతీలకు ఎల్ఈడీ లైట్లు పంపిణీ చేశారు.

### అన్నదాన కార్యక్రమాలు

తన తల్లిదండ్రులు కీర్తిశేషులు పబ్బ అంజయ్య గుప్త రామవ్వ జ్ఞాపకార్థం భగలాముఖి శక్తిపీఠంలో ప్రతి అమావాస్య నాడు భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేస్తారు.నర్సాపూర్ నియోజకవర్గ వివిధ మండలాలలో నూతనంగా నిర్మిస్తున్న గుడులు గోపురాలకు తగిన విరాళాలు అందించారు. బంజారా ఆరాధ్య దైవమైన సేవలాల్ జగదాంబ భవాని నూతన దేవాలయాలకు విరాళాలు అందజేశారు.




### యువతకు చేసిన సేవా కార్యక్రమాలు

యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా ఉండడానికి శారీరకంగా ఎదుగుదలకు క్రీడలను ప్రోత్సహించారు. అందులో భాగంగానే క్రికెట్, వాలీబాల్ కిట్లతో పాటు జెర్సీ టీ షర్టులు అందజేశారు. జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రతిభ కనబరిచిన వారికి ఆర్థిక సహాయం అందజేసి ప్రోత్సహించారు.

### ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ముందంజ..

తెలుగు రాష్ట్రాలలో ఎక్కడా లేనటువంటి దేవాలయము భగలాముఖి అమ్మవారి శక్తిపీఠం. ఈ దేవాలయ నిర్మాణానికి 30 గుంటలు భూమి ఇవ్వడంతో పాటు భగలాముఖి శక్తిపీఠం గుడి నిర్మాణానికి తన వంతు విరాళం అందజేశారు. అంతేగాకుండా నర్సాపూర్ నియోజకవర్గంలోని పలు దేవాలయాలకు విరాళాలు, అభివృద్ధి నిధులను అందించారు.



### పలువురికి ఆర్థిక సహాయం...

శివంపేట మండలంలోని ప్రజలకు పార్టీలకు అతీతంగా మరణించిన కుటుంబాలకు, రోడ్డు ప్రమాదాలకు గురైన వ్యక్తులకు మెరుగైన వైద్యం కోసం ప్రతి కుటుంబానికి రూ.5 వేలతో పాటు నిత్యావసర సరుకులు అందిస్తారు. మండలంలోని నిరుపేద కుటుంబాలకు ఆడపడుచు వివాహానికి పేదింటి పెండ్లికి పెద్దన్నగా పుస్తె మెట్టలు అందజేశారు. శివంపేట మండలంలోని పిల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత నిధులతో విద్యా వాలంటీర్లు ఏర్పాటు చేశారు. వారికి తగిన జీతం ప్రతినెలా చెల్లిస్తారు. మండలంలోని వివిధ గ్రామాలలో నీటి సమస్యలు తీర్చిన నేత. మండలంలోని పలు గ్రామాలలో నీటి సమస్యలున్న ప్రతిచోట సొంత నిధులనుంచి సుమారు 62 బోరు బావులను వేయించిన అపర భగీరథుడుగా గుర్తింపు పొందారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



- రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ
- చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ పథకాలు అందించాలి
- ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారు గ్రామ సభలలో అర్జీలు సమర్పించవచ్చు
- ఈనెల 21 నుంచి గ్రామసభలు ప్రారంభం
- గ్రామ సభలకు ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, జనవరి 19(సిరి న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. ఆదివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా లోని ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు ఎంపీడీవోలు తహసిల్దార్లు నియోజకవర్గం ప్రత్యేక అధికారులతో ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నరైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ వంటి పథకాలపై, ఈనెల 21 నుండి చేపట్టనున్న గ్రామసభలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని, చివరి లబ్ధిదారుని వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డ్స్ అందించడం జరుగుతుందని,ఇంతకుముందు జరిగిన సర్వేల లో ఎప్పుడు దరఖాస్తు ఇవ్వకపోయినా గ్రామ సభ కి వచ్చి దరఖాస్తులు ఇస్తే తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారి చేసినట్లు కలెక్టర్ అధికారులు వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 ప్రతిష్టాత్మక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటిస్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా స్వీకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు జారీకి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని అన్నారు.వ్యవసాయ యోగ్యమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్కు 6000/-రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ప్రతి ఎకరానికి ఇవ్వబడుతుందని చెప్పారు.ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబము 2023 - 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్కు 6000/-రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/- రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఇవ్వబడుతుంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇంటి యజమాని పేరు మహిళా అయి ఉండాలని, మహిళ యొక్క బ్యాంక్ ఖాతా నెంబరు ఆధార్ నెంబరు ను ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామసభల వద్ద ప్రజల కు మంచి నీరు, కుర్చీలు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ సంగారెడ్డి జిల్లా వైస్ ఛైర్మన్‌గా డా.పుల్లూరి ప్రకాష్



**సంగారెడ్డి, జనవరి 19 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం లో ఆదివారం వరల్డ్ కన్సుమర్ రైట్స్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నలమాసు శ్రీకాంత్ గౌడ్ ..సంగారెడ్డి జిల్లా వరల్డ్ కన్సుమర్ రైట్స్ సంస్థ వైస్ ఛైర్మన్ గా డా.పుల్లూరి ప్రకాష్ కి నియామక పత్రం అందజేశా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్ప టికే 4 రాష్ట్రాలలో ఈ సంస్థ కార్యక లాపాలు ప్రారం భించింది అని, త్వరలోనే దక్షిణ భారత దేశంలో అన్ని రాష్ట్రాల్లో సంస్థ కార్యక్రమాలు ప్రారం భిస్తున్నామని, వినియోగదారునికి అవ గాహన తోపాటు బాధ్యతలు తెలియ జేయడం ప్రధాన కర్తవ్యమని తెలియజేసారు. ఈ కార్యక్ర మంలో సంస్థ జిల్లా అధ్యక్షు రాలు శ్రీమతి అరుణ , ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వర రావు, మాశెట్టి ప్రభాకర్, జ్ఞానేశ్వరి, నవీన్, రమేష్, సొహైల్ తదితరు లు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న వారికి ఉద్యోగాలివ్వాలి

**మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి**




**సంగారెడ్డి, జనవరి 19 (సిరి న్యూస్ ):** కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కింద చేపడుతున్న నియామకాల్లో నిబంధనలు పాటించని అధికారులను ఉద్యోగం నుంచి తొలగించాలని అందులో పని చేసిన వారికి ఉద్యోగాలు కల్పించాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం స్థానిక సుందరయ్య భవన్లో నిర్వహించడం జరిగింది. యాదగిరి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్నవారికే ఉద్యోగాలివ్వడం చాలా దారుణమన్నారు. మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు రావాలంటేనే అధికారులకు చేతులు తడిస్తే తప్ప ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఆస్పత్రిలో కొన్నేళ్లుగా పనిచేస్తున్న కార్మికులను కాదని ఇతరులకు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలివ్వడం అన్యాయమని దుయ్యబట్టారు. ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు పేరుమీద నోటిఫికేషన్ వేయకుండా ఎలా రిక్రూట్మెంట్ చేస్తారన్నారు. నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు తీసుకున్న వారిని తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే నియామ కాల్లో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని లేదా పోరాటం మరింత తీవ్రతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు సదా నందం, మహేందర్, నాగరాజు, సునీత, లక్ష్మణ్, శ్రీనివాస్, నాగార్జున, భాగ్యలక్ష్మి, భార్గవి తదితరులు పాల్గొన్నారు

## షాహిన్ కళాశాలలో క్రమ శిక్షణ, మంచి బోధన

**రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు కూన వేణు**



**సంగారెడ్డి, జనవరి 19(సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పట్టణ కేంద్రంలో షాహిన్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అదృష్టవంతులని యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు అన్నారు. కళాశాల ఆవరణలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ కూన వేణు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.షాహిన్ కళాశాల యందు మంచి బోధన క్రమశిక్షణ ఈ కాలేజీలో బోధన సిబ్బంది, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధిస్తున్నారని కాలేజీలో చదివి విద్యార్థులు మంచి చదువు చదివి తల్లిదండ్రులు పేరు నిలబెట్టాలని ఎంతో కష్టపడి భవిష్యత్తులో పిల్లలు ఎదగాలని ప్రతి తల్లిదండ్రుల ఆలోచన ఉంటుందని, వారి ఆలోచనలను ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉన్నదని మంచి మార్గాన్ని లక్ష్యంగా పెట్టుకొని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులు పేరు నిలబెట్టాలని ఎంతో కష్టపడి భవిష్యత్తులో పిల్లలు ఎదగాలని ఆకాంక్షించారు.మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన విద్య షాహిన్ కాలేజ్ లో విద్యాబోధన చేస్తున్నారని డాక్టర్ కూన వేణు పేర్కొన్నారు.విద్యార్థులకు 100% చదివిన విద్యార్థులకు 20 మంది ఉండగా 50% చదివిన వాళ్లు 60 శాతం 100% చదివిన వాళ్లు 25% విద్యార్థులందరికీ, షాహిన్ కాలేజ్ ప్రిన్సిపల్ అష్రఫ్, మరియు డాక్టర్ కూన వేణు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. వారికి కాలేజీలో ఫ్రీగా చదువుకునే అవకాశం ఉందని అందుకే సాయం కాలేజీ విద్యార్థులు అదృష్టవంతులు అని డాక్టర్ కూనవేణు పేర్కొన్నారు, అనంతరం షాహిన్ కాలేజీ ప్రిన్సిపాల్ అష్రఫ్ కాలేజీ సిబ్బంది కలిసి డాక్టర్ కూనవేణును సన్మానించడం జరిగింది

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



**మిరుదొడ్డి, జనవరి 19 సిరి న్యూస్:** ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలను ప్రతిఒక్కరు తప్పనిసరిగా పాటించాలని బొంపల్లి ఎస్సై హరీష్ అన్నారు. ఆదివారం అక్బర్ పేట భూంపల్లి మండలం లో ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. హెల్మెట్ వాడకపోతే ప్రమాదాలు ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుందని చూపించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి, జనవరి 19(సిరి న్యూస్):** టిజిఐఐసి ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా నియోజకవర్గం లోని 87 మంది లబ్ధిదారులకు సుమారు 50 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ఆదివారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీసీ ఛైర్మన్ రామ్ రెడ్డి ఆత్మకమిట ఛైర్మన్ ప్రభు సదాశివపేట మండల అధ్యక్షులు సిద్దన్న , మండల నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,మునిపల్లి సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్,కిరణగౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అందరికీ అవగాహన అవసరం





- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి

**రామచంద్రపురం, జనవరి 19 సిరి న్యూస్:** సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్స్ విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజపుష్ప రెసిడెన్షియల్ వెల్ఫేర్ సొసైటీలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ అరెస్టులపై ప్రజలంతా అలర్ట్‌గా ఉండాలని, పోలీసులు ఎవ్వరూ డిజిటల్ అరెస్టులు చేయరని అన్నారు. అలాంటి ఫోన్ కాల్స్ వస్తే సైబర్ నేరగాళ్ల పనేనని గుర్తించాలన్నారు. సోషల్ మీడియాను అదునుగా చేసుకొని యూత్, సీనియర్ సిటిజన్స్, స్టూడెంట్స్, ఉద్యోగులను వివిధ రకాలుగా టార్గెట్ చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, అందుకే వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడం, అపరిచిత వ్యక్తుల పోస్టులను నమ్మడం లాంటివి చేయకూడదని సూచించారు. సైబర్ ఫ్రాడ్స్ విషయాలపై 1930 కు కాల్ చేసి ఫిర్యాదు, సమాచారం అందిచవచ్చని సైబర్ క్రైమ్ జరిగిన గంట వ్యవధిలో ఫిర్యాదు చేస్తే నగదును సీజ్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

స్మార్ట్ ఫోన్లు వాడే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత లింక్‌లను క్లిక్ చేసి సైబర్ కేటుగాళ్ల వలలో పడవద్దని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీలు హరికృష్ణ, కేవీఎం ప్రసాద్, సూర్యప్రకాశ్, తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ, సభ్యులు మదన్ మోహన్, వేణుగోపాల్ రెడ్డి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయస్థాయిలో సీపీఐ పార్టీకి గుర్తింపు

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి
- సిద్దిపేటలో ఘనంగా సీపీఐ శతజయంతి వేడుకల సభ



**సిద్దిపేట, జనవరి 19 సిరి న్యూస్:** భారత కమ్యూనిస్టుపార్టీఅంతర్జాతీయస్థాయిలోగుర్తింపుపొందినపార్టీ అనిజాతీయకార్యవర్గసభ్యులు చాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. పేద వర్గాల సంక్షేమంకోసం పనిచేస్తున్న పార్టీ సీపీఐ అని అన్నారు. కూడు,గూడు భూమి,కోసం అనేక పోరాటాలు చేసి పేదల పక్షాన నిలిచిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపం హాల్లో సీపీఐ శతజయంతి వేడుకల సభ ఏర్పాటు చేశారు. విక్టరీ టాకీస్ నుండి శివమ్స్ ఫంక్షన్ హాల్ వరకుభారీగార్యాలీగావచ్చిసభనిర్వహించారు. ఈ సభలోసీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీశాసనసభాపక్షానేతచాడవెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. వందేళ్ల శతజయంతి సభలు జరుపుకున్నాం, కానీ అధికారంలోకి ఎందుకు రాలేకపోతున్నామో మనము ఒకసారి ఆలోచన చేయాల్సినఅవసరంఎంతైనాఉందన్నారు.ప్రపంచంలోని చైనా, వియత్నామ్, ఫిలిప్పీన్స్, క్యూభా వంటిదేశాలలోకమ్యూనిస్టుపార్టీ పేదలకు విద్య వైద్యం న్యాయం వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకుఅక్కడిప్రభుత్వాలుకృషిచేస్తున్నాయని చాడ తెలిపారు.మనదేశంలోఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన బిజెపి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించిందని ఆయన విమర్శించారు. కార్మికుల హక్కులు హరించేవిదంగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిందని, వాటిని ఏఐటీయూసీ ప్రజా సంఘాలతో కలిసి పోరాటాలు చేస్తేనే ఆ నల్లచట్టాలను కేంద్రం వెనక్కితీసుకుందని చాడతెలిపారు.దున్నేవానికే భూమికావాలిఅనిపోరాటాలుచేసిఅనేకమంది ఆయువులు బాసరని ఆయన గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ప్రజల్లో ఉండి పేదల హక్కులకోసంమరోసారిపోరాటాలకుసిద్ధంకావాలని చాడపిలుపునిచ్చారు.సిపిఐపార్టీరాష్ట్రకంట్రోల్ కమిషన్ సభ్యులు ఎడ్లవెంకట రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గడిపే మల్లేష్, బట్టు దయానంద రెడ్డి, అందే అశోక్, ఎడల వనేష్, పోతిరెడ్డి వెంకటరెడ్డి, కిష్టపురం లక్ష్మణ్, జాగిరి సత్యానారాయణ గౌడ్, కనుకుంట్ల శంకర్, స్వాతంత్ర్య సమరయోధుడు గంబీరపు రామయ్య, పట్టణ కార్యదర్శి జీ. బన్సీలాల్, జెరిపోతుల జనార్ధన్, సంగెంమధు,శివలింగుకృష్ణ,కొమ్ములభాస్కర్, ఈరి భూమయ్య, యాదగిరి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గూడ పద్మ, ముంజ గోపి, ఆది రంగారెడ్డి, రామగళ్ళ నరేష్, బోనగిరి రూపేష్, స్వర్గంరాజేశం, సుధాకర్,పాల్గొన్నారు.

# నర్సాపూర్ ప్రీమియంలీగ్ విజేత సర్కిల్ సుబ్బు ఎలెవన్ జట్టు



**నర్సాపూర్ జనవరి 19 (సిరి న్యూస్):** నర్సాపూర్ పట్టణం జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో గతవారం రోజులుగా జరుగుతున్న నర్సాపూర్ ప్రీమియర్ లీగ్ (ఎన్ పీ ఎల్) జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఆదివారం ఫైనల్ మ్యాచ్ లో సర్కిల్ సుబ్బు ఎలెవన్ జట్టు విజేతగా నిలిచింది. సూర్య ఇంటీరియల్స్ జట్టు రన్నర్ గా నిలిచింది. ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నహీం ముద్దీన్ మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నాయకులు మొహమ్మద్ షరీఫ్ నరసిం హులు, షేక్ హుస్సేన్ నాగరాజు గౌడ్ జాన్, వినయ్, సైఫ్ అలీ క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**నర్సాపూర్ జనవరి 19(సిరి న్యూస్):** నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లింగాపూర్ గ్రామానికి చెందిన చింతల రాణికి ఆపరేషన్ నిమిత్తం మంజూరైన రెండు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్కును హైదరాబాదులో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అందించారు. ఆమె మాట్లాడుతూ ఆసుపత్రుల్లో చికిత్స కోసం పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతున్నారు. ఈ కార్యక్ర మంలో లింగాపూర్ మాజీ సర్పంచ్ ఉప్పల అశోక్, బీ ఆర్ ఎస్ నాయకులు లక్ష్మి నర్సయ్య, చింతల అంజయ్య, చింతల విఠల్, బోయిని లింగం తదితరులుఉన్నారు.

# ముగిసిన కేతకి ఆలయ అర్చక బృందం యాత్ర




**ఝరాసంగం జనవరి 19(సిరి న్యూస్):** ఝరాసంగం మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం అర్చక బృందం, మిత్ర బృందంతో కలిసి వెస్ట్ బెంగాల్ లోని గంగాసాగర్ కుంభ మేళా, అస్సాంలోని గవ్వతి కామాఖ్య దేవి దేవాలయం, ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్రాజ్ కుంభమేళా పుణ్య క్షేత్రాలు ఆచరించి దైవదర్శనాలు లోక కళ్యాణం కొరకై పది రోజుల తీర్థ యాత్రలు ముగించుకొని తిరిగి బయలుదేరారు. అర్చక బృందం సభ్యులు మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నామ న్నారు.


# రోడ్లపై చెత్త వేయకూడదు

## మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్



**నర్సాపూర్, జనవరి 19 (సిరి న్యూస్):** నర్సాపూర్ పట్టణం 1 వార్డులోని జగన్నాథరావు కాలనీలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ పరిశీలించారు. కాలనీ సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏదైనా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. రోడ్లపై చెత్తవేయకూడదన్నారు. వార్డులో రోడ్లు, మురికి కాలువ శుభ్రంగా ఉంచాలని, మంచినీటి సరఫరా, వీధి దీపాలు సక్రమంగా చూడాలని వార్డు అధికారి రాజు తగు ఆదేశించారు . ప్రజలు చెత్తను రోడ్ల పైన మురికి కాలువలో ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి-పొడి చెత్తను వేరు చేసి, పురపాలక సంఘం యొక్క స్వచ్ఛ ఆటోలో వేయాలని ఈ కాలనీ అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్నందున క్రిమి కీటకాలు, విష సర్పాలు వచ్చే అవకాశం ఉన్నందున కాలనీలో పొదలు తొలగించుటకు ఆదేశిస్తూ, ప్రజలు చిన్నపిల్లలను ఆరుబయట వీధి కుక్కలకు కోతులకు దూరంగా ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి రాజు, కాలనీవాసులు ప్రజలు పాల్గొనడం జరిగింది.



# బహుముఖ ప్రజ్ఞాశాలి అవుసుల భాను ప్రకాష్

తెలుగు భాషోపాధ్యాయునిగా, అవధానిగా, వక్తగా, వ్యాఖ్యాతగా, ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయితగా, కమిటీ సభ్యులుగా, వ్యక్తిత్వ వికాస నిపుణులుగా, బాలగేయ కవిగా, మోటివేషనల్ స్పీకర్ గా సాహితీ లోకంలో తనకంటూ ఒక ప్రత్యేకత స్థానాన్ని సుస్థిరపరచుకొన్న అవుసుల భానుప్రకాశ్ పిల్లల కోసం ట్రెండింగ్ పద్యాలు పుస్తకంతో బాల సాహితీవేత్తల కుటుంబంలో చేరిపోయాడు. శ్రీమతి శ్రీ శశిరేఖ గోపాల్ దంతులకు 24 డిసెంబరు 1979న మెదక్ జిల్లాలో జన్మించిన భానుప్రకాశ్ విద్యాభ్యాసం డిగ్రీ వరకు మెదక్ లోనే గడిచింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ తెలుగు పూర్తి చేశాడు. చిన్నప్పటి నుండి పద్యం పట్ల ఆసక్తి అభిరుచి కనబరిచే భాను ఎమ్మే ద్వితీయ సంవత్సరంలో 'భారతీ నీకై అక్షర హారతీ!' అనే కందపద్యాల అర్ధశతిని రచించాడు. విద్యార్థిగ ఉన్నప్పుడే ఆర్ట్స్ కాలేజీలో పద్యకృతిని వెలువరించిన ఘనత సొంతంచేసుకున్నాడు. కాంట్రాక్టు లెక్చరర్ గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన భాను 2009లో ప్రభుత్వోద్యోగం పొంది స్కూల్ అసిస్టెంట్ తెలుగుగా కొనసాగుతున్నాడు. యుగయుగాల తెలుగుసాహిత్యం అన్వయసూత్రం అనే అంశంపై పరిశోధ చేసి ఎంఫిల్ పట్టాపొందాడు. ప్రస్తుతం 'తెలంగాణలో అవధానం-సమగ్రపరిశీలన' అనే అంశంపై పీహెచ్ చేస్తున్నాడు. ఒకవైపు పిల్లలకు పాఠాలు బోధిస్తూనే విషయనిపుణునిగా ఉపాధ్యాయశిక్షణల్లో తనవంతు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాడు. ఉమ్మడి రాష్ట్రంనుండి ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయితగా, తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత పాఠ్యపుస్తక రచనా కమిటీ సభ్యులుగా సేవలందిస్తున్నాడు భాను. ఇదంతా ఒక ఎత్తైతే అతని రచనావ్యాసంగం మరోఎత్తు. తాను స్వయంగా రచించి ప్రచురించడమేకాదు, వివిధ సందర్భాల్లో అనేకమంది కవులతో రచనలు రాయించి పలు సంకలనాలకు సంపాదకత్వం వహించాడు. భాను కలం నుండి జాలువారిన రచన లివి. భారతీనీకై అక్షరహారతి(కందపద్యాలు), హైం దవ వీరా (శివాజీ గేయగాథ), అంతర్నేత్రం (వచన కవిత్వం), ఆవాహన (వివేకానంద ప్రేరణ గీతిక), మెతుకుసీమ కవనసీమ(సంపాదకత్వం), జరబోలోశంకర (వ్యంగ్యఖండికలు, బంగరు తెలగాణ (శతకం), భారత్ మాతాకీ జై (సంపాదకత్వం), తెలగాణవీరుడా (శతకం), ప్రణయమధురిమ( రుబా యీలు), మానవభారతం (వచన కావ్యం), వాగ్దేవతాశతకం, సైనికార్చన(సంపాదకత్వం), కవితరంగిణి (గేయకావ్యం), సంగారెడ్డి జిల్లా సాహిత్య చరిత్ర ( సాహిత్య అకాడమీ ప్రచురణ), పద్యప్రభంజనం (సంపాదకత్వం),అమృతమూర్తులు(దేశభక్తి కావ్యం), నువ్వు నేను (శివ తత్త్వాలు), పచ్చధనం (సంపాదకత్వం), అవధానతెలంగాణ (వ్యాసావళి), మేలుకోర ఓ మనిషీ(పర్యావరణ గేయకావ్యం), శ్రీరామాయణ భానువు (పద్యకావ్యం), ట్రెండింగ్ పద్యాలు (బాలసాహిత్యం).

ఈ రచనలన్నీ సామాజిక చైతన్యాన్ని రగిలించేవే. జగతిగతికి దిశానిర్దేశం చేసేవే!

## సాహిత్యసేవకు అనేక సత్కారాలు..

భానుప్రకాష్ తన సాహిత్య సేవకు అనేక సత్కారాలు అందుకున్నారు జాతీయ సాహిత్య పరిషత్తు, సిద్దిపేట వారి ఉత్తమ యువకవి పురస్కారంగాంధీ ప్రతిష్టాన్ & గాంధీ గ్లోబల్ కుటుంబం వారిచే స్వర్ణకంకణ సత్కారం , సాహితీ కళాప్రవీణ' బిరుదును పొందడం. (2018)గురజాడ ఫౌండేషన్, అమెరికా వారి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి సాహిత్య పురస్కారాలు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం (2017)జిల్లా సాహితీ పురస్కారం (2011)సహస్ర కవితా వైభవం వారిచే సహస్ర పద్య కంఠీరవ బిరుదు ప్రదానం (2017)ప్రపంచ తెలుగు మహాసభల్లో పద్య కవిత్వ సదస్సు నిర్వహణ సత్కారం (2017)రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ వారి కాళోజి జయంతి పురస్కారం (2015)తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పద్య తెలంగాణ కవిత్వ పుర స్కార ం (2016)రాష్ట్ర అవతరణ వేడుకల సాహిత్య పురస్కారం (2016)వివిధ సంస్థల చేత వ్యాఖ్యాన సత్కారాలుఅనేక (దాదాపు వెయ్యికి పైగా ) ప్రభుత్వ / ప్రత్యేక కార్యక్రమాల వ్యాఖ్యాన సేవలు, సత్కారాలు అనేక సందర్భాలలో కవిత్వ పఠన సత్కారాలునలభైకి పైగా అష్టావధానాల నిర్వహణలో అవధాన సత్కారాలుతెలుగు రక్షణ వేదిక వారి సాహిత్య పురస్కారం మొదలైనవి వీరు అందుకున్న పురస్కారాలలో కొన్ని.

భానుకలం సమాజానికి ఎంత దిశానిర్దేశం చేసిందో అంతే స్థాయిలో పిల్లల కోసం తపిచింది. పిల్లలకోసం బాలగేయాలు, పద్యాలు రచించాడు. రచించడమే కాదు ఆ గేయాలను పిల్లల మధ్య పిల్లవాడై వారితో కలసి పాడుతూ ఆడుతూ చిత్రీకరించి యూ ట్యూబులో ఉంచాడు కూడా! బాలల జీవితాలను బంగారు మయం చేయడానికి, వారిలో జీవన మూల్యాలు పెంపొందించడానికి భాను కలం ఎప్పుడూ ముందుంటుంది

- వ్యాసకర్త: డాక్టర్ సాగర్ల సత్తయ్య, 7989117415

# క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి





- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్‌చెరులో ప్రారంభమైన 35వ మైత్రి క్రికెట్ కప్ పోటీలు

**పటాన్‌చెరు, జనవరి 19 సిరి న్యూస్:** నేటి తరం యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35వ మైత్రి క్రికెట్ ట్రోఫీని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడా రంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం 7 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత రెడ్డి, పారిశ్రామికవేత్తలు కే. సత్యనారాయణరెడ్డి, సి. సత్యనారాయణ రెడ్డి, సిఐ వినాయక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి, అఫ్జల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేలుగా గుర్తించాలని ప్రతిపాదనలు పంపా

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, జనవరి 19(సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డ, మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని రెండు రహదారులను నేషనల్ హైవేలుగా గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్లు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రాజేష్ చౌహాన్ రామకృష్ణ, హనుమాండ్లు, నర్సింలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులందరికీ వేతనాలు చెల్లించాలి



**నారాయణఖేడ్, జనవరి 19(సిరి న్యూస్):** మున్సిపల్ కార్మికులందరికీ ఒకేసారి వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ కార్మికులందరికీ ఒకేసారి వేతనాలు చెల్లించాలి ఇప్పటివరకు ఏ మున్సిపాలిటీలోను కొందరికి ఒకసారి మరికొందరికి ఇంకోసారి జీతాలు ఇచ్చే ఆనవాయితీ లేదన్నారు. కానీ నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో మాత్రం సగం మందికి వేతనాలు చెల్లించి మరో సగం మంది వేతనాలు చెల్లించకపోవడంతో ఆ కార్మికులు బాధపడుతున్నారు. ఈ పద్ధతి సరేంది కాదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ లో ఉన్న మిగతా బిల్ కలెక్టర్ల గాని వాటర్ సప్లై దారులకు అటెండర్ల కూ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



రేగోడ్ మండల కేంద్రంలో సోమవారం చెన్నయ్య గారి నర్సింలు మాజీ సర్పంచ్ స్మారకార్థం క్రికెట్ టోర్నీ నిర్వహించారు. శాసనసభ్యులు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి, క్రికెట్ మ్యాచ్ లో విజేతలకు ప్రైజ్ మనీ బహుమతులను అందజేశారు. మున్నూరు కిషన్, పిసిసి సభ్యులు, యాదగిరి, మాజీ జెడ్పిటిసి, దిగంబర్ రావు, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. -నారాయణఖేడ్

# యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ కు వ్యతిరేకంగా పోరాడాలి



**సంగారెడ్డి, జనవరి 19(సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలో కెమిస్ట్రీ భవనంలో తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ సంగారెడ్డి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జరిగింది. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామచందర్, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సిత ప్రజ్ఞ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ , ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గం టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి, తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ ఉద్యమ ఫలితంగా సాధించామని త్వరలోనే సర్వీస్ పెన్షన్ సాధించబోతున్నామని తెలిపారు కేంద్ర ప్రభుత్వం యూపీఎస్ విధానం కొరకు గడువు విధించిన 01-04-2025 లోపే యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ కు వ్యతిరే కంగా పోరాడవలసిన అవసరం ఉందని తెలిపారు అలాగే సిపిఎస్ విధానం రద్దు కొరకు, ఉద్యోగ, ఉపాధ్యాయుల అన్ని సమస్యలు తీరడానికి సంఘం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి ని మొదటి ప్రాధాన్య ఓటుతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమృత్ కోశాధికారి మల్లేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శులు అంజన్న ,శ్రీనివాస్ ,ప్రకాష్ రావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఫారుక్ పాల్గొన్నారు.

## చాముండేశ్వరిదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**చిలిపిచేడ్ జనవరి 19 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండలంలో శ్రీ చాముండేశ్వరి దేవి 42వ వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజైన ఆదివారం నాడు శ్రీ చాముండేశ్వరి మాత అమ్మవారిని నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి దర్శించుకొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ఒడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి మాజీ జిల్లా గ్రంథాల చైర్మన్ చంద్రగౌడ్ నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీం సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మనోహర నరసింహారెడ్డి దుర్గా రెడ్డి గోపాల్ రెడ్డి లక్ష్మణ్ యాదగిరి బిక్షపతి రాకేష్ విట్టల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి కిషన్ రెడ్డి ఎంసి విట్టల్ వీరస్వామి మల్లయ్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనుల పరిశీలన



**జిన్నారం, జనవరి 19 సిరి న్యూస్ :** జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డ్ లో నిర్మిస్తున్న సి సి రోడ్డును మున్సిపల్ చైర్పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యత పరిమాణాలు పాటించాలని, లేనియడల చట్ట పరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని ఆమె అన్నారు. ఇప్పటికే మున్సిపల్ పరిధిలోని చాలా రోడ్డులు పూర్తి అయ్యాయని, త్వరలో మిషన్ భగీరథ నీటిని కూడా ఇంటింటికి సరఫరా చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి సిద్ధం



**మనోహరాబాద్, జనవరి 19(సిరి న్యూస్):** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులకు, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు పోటీ చేయడానికి సిద్ధం కావాలని బిజెపి నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ లో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీ చేయడానికి సిద్ధం కావాలన్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీ అధ్యక్షులను సీనియర్ నాయకుడు సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు అజయ్ కుమార్, మండల నాయకులు కొల్తూరి నరేష్ గౌడ్, సింగం శ్రీకాంత్, ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ సింగ్ ఠాకూర్, బాలకృష్ణ, కుంట మహేష్,మల్లేష్, దుర్గేష్,రాజేష్, భూపాల్ రెడ్డి,కిరణ్,శ్రీకాంత్, రితేష్,విజయ్, ఏమనాగరాజు,యాదగిరి, శివగౌడ్, మురళియాదవ్, పవన్ దాస్,అభిలాష్, ప్రవీణ్, నాగరాజు పాల్గొన్నారు.

# తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న

- రజాకర్లపై తిరగబడి పేదల ఆకలి తీర్చిన యోధుడు
- ఆయన స్ఫూర్తితో ముందుకు కదులుదాం: నీలం మధు ముదిరాజ్..
- మీర్ పెట్ లో పార్టీలకతీతంగా ఘనంగా పండగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ..

**పటాన్‌చెరు, జనవరి 19 సిరి న్యూస్ :** నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న అని నీలం మధు ముదిరాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ లో ఏర్పాటు చేసిన పండగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ గార్లతో కలిసి నీలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్న కు పండగ సాయన్న అని పేరు వచ్చిందన్నారు. ముదిరాజ్ కులంలో పుట్టిన ఈ మహనీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి నిలిచి బహుజనులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు. అలాంటి మహావీరుడు స్ఫూర్తితో మనమంతా ముందుకు కదలి పేదల పక్షాన నిలబడదామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రేఖ లక్ష్మణ్, పద్మ భాస్కర్, అందేలా శ్రీరాములు యాదవ్, షాద్నగర్ అందాబాబు, మిద్దెల సంతోష్, నిర్వాహకులు మీర్పేట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూలకారం శివశంకర్, జిల్లెలగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అల్లగోని కుమార్, గొర్కే జగన్, యేడ్ల మల్లేష్, చింతల రాఘవేందర్, తుమ్మల రమేష్, బొమ్మ కంటి దయానంద్, అధిక సంఖ్యలో ముదిరాజ్ సోదరులు హాజరయ్యారు.







# పనుల్లో నాణ్యత పాటించాలి

- నాసిరకం పనులు చేపడితేకఠిన చర్యలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- అందోల్‌లోని ప్రభుత్వ విద్యా సంస్థలను ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి

**సంగారెడ్డి, జనవరి 19 సిరి న్యూస్:** అందోల్ నియోజకవర్గం లోని ప్రభుత్వ విద్యాసంస్థలు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాసిరకం పనులను సహించేది లేదని నాశరకం పనులు చేపడుతున్న కుత్తేదారులు అధికారులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరించారు. ఆదివారం మంత్రి దామోదర్ రాజనర్సింహ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హైదరాబాద్ నుండి నేరుగా పుల్కల్ మండలంలోని కేజీబీవీకి వెళ్లిన మంత్రి, అక్కడ చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆ తర్వాత పుల్కల్, అందోల్ మండలాల్లోని మోడల్ పాఠశాలలు , గురుకుల పాఠశాలలు, పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కాలేజీలను సందర్శించారు. స్కూళ్లలో నిర్మిస్తున్న మోడ్రన్ కిచెన్స్, డైనింగ్ హాల్స్ డిజిటల్ క్లాస్‌రూమ్స్, పేరెంట్స్ వెయిటింగ్ హాల్స్, సెక్యూరి టీ రూమ్స్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్స్, తదితర నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. విద్యా సంస్థల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. ఎక్కడైనా లోపాలు ఉన్నట్టు అధికారులు గుర్తిస్తే వెంటనే వాటిని గుత్తేదారులతో సరి చేయించాలన్నారు. నాసిరకంగా పనులు చేపట్టే గుత్తేదార్లపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వీలైనంత త్వరగా విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు, టీచర్లతో మంత్రి మాట్లాడారు.

వారి బాగోగులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత టీచర్లదేనని మంత్రి గుర్తు చేశారు. అన్నిరకాల సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. విద్యా సంస్థలకు అవసరమైన నిధులు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని, సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని టీచర్లకు మంత్రి సూచించారు. అందోల్ నియోజకవర్గాన్ని ఉమెన్ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి గుర్తు చేశారు. ఇప్పటికే అనేక పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పామని, ఇటీవలే నర్సింగ్ కాలేజీ కూడా ప్రారంభించామన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు వచ్చి అందోల్‌లో చదువుకుంటుకున్నారని, వారందరీ బాగోగులూ చూసుకోవాల్సిన బాధ్యత అందోల్ ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. త్వరలోనే కొత్త నర్సింగ్ కాలేజీ భవనం, హాస్టల్, హాస్పిటల్ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున మరింత శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి సూచించారు. పుస్తకాలు, ఇతర వసతులు కావాలంటే టీచర్లను అడగాలన్నారు. సబ్జెక్ట్‌లో సందేహాలు ఉంటే వెంటనే టీచర్లను అడిగి తెలుసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. . టీచర్లు ఎక్కువ సేపు పిల్లలతో ఉండాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని మంత్రి సూచించారు. పిల్లలకు మంచి భోజనం పెట్టాలన్నారు. భోజనం విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ప్రభుత్వం రూపొందించిన నూతన మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు ప్రతిరోజు అందించేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ పాండు, తహసీల్దార్ విష్ణు సాగర్ ,కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమురవెల్లి మల్లన్న జాతర ప్రారంభం

- భారీగా తరలివచ్చిన భక్తులు

**సిద్దిపేట, జనవరి 19 సిరి న్యూస్:** సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతర ఘనంగా ప్రారంభమైంది. సంక్రాంతి తర్వాత వచ్చిన తొలి ఆదివారం కావడంతో భారీగా భక్తులు తరలివచ్చి మల్లన్నను దర్శించుకుంటున్నారు. సుమారు రెండున్నర నెలల పాటు కొనసాగనున్న ఈ జాతర.. ఉగాదికి ముందు వచ్చే ఆదివారంతో ముగియనుంది. మల్లన్న ఆలయంలో ప్రతి ఆదివారం విశేష కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు బోనాలతో ఆలయానికి వెళ్లి స్వామి, అమ్మవార్లకు నైవేద్యం సమర్పిస్తారు. పట్నం వేసి కల్యాణం జరిపించి మొక్కు తీర్చుకుంటారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. రాజగోపురం పక్కన ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటుచేశారు. వాటిపై చలువ పందిళ్లు వేయించారు. కొత్తగా నిర్మించిన ప్రసాదాల విక్రయం, ఆర్జిత సేవల రసీదుల అందజేత కేంద్రం వద్ద పక్కా క్యూలైన్లు నిర్మించారు



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

- విద్యా ,వైద్యం,ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే లక్ష్యం
- గౌరవెల్లి, గండిపల్లి పూర్తి చేసి సాగునీరు అందిస్తాం
- గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కారిస్తాం
- అక్కన్న పేటలో ప్రతి తండా కి రోడ్డు , మంచి నీటి నల్లా కనెక్షన్ల కనెక్టివిటీ పూర్తి చేస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

# తండాల్లో మెరుగైన వసతులు కల్పిస్తాం




**సిద్దిపేట, జనవరి 19 సిరి న్యూస్:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరుగులు పెట్టిస్తున్నారు. నియోజకవర్గంలోని అక్కన్నపేట్, హుస్నాబాద్ మండలాల్లో 15.39 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అక్కన్నపేట మండలం బోడిగెపల్లి గ్రామంలో రూ.1.5 కోట్లతో పీడబ్ల్యూడీ రోడ్డు నుండి బోడిగపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బంజారాహిల్స్ తండా లో తాగునీటి పైప్ లైన్లు & నల్లాలను ప్రారంభించారు. గౌరవెల్లి పంచాయతీ పరిధిలోని సేవలల్ కాలని లో వాటర్ ట్యాంక్ & మంచినీటి పైప్ లైన్ ను ప్రారంభించారు. సేవలాల్ మహారాజ్ తండా లో నూతన తండా-2 వద్ద ఓహెచ్ఎస్ఆర్ & పైప్ లైన్ ప్రారంభించారు.తుక్కితండా (నందారం) లో 58 లక్షలతో జడ్పీ రోడ్డు నుండి తుక్కితండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గండిపల్లి గ్రామంలో జడ్పీ రోడ్డు 1.54 కోట్లతో వయా దెక్యా నాయక్ తండా మీదుగా శ్రీరాంతండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గండిపల్లి సరేరం క్రాస్ వద్ద కుందనవారి పల్లి నుండి 1.89 కోట్లతో వయా చౌటకుంట తండా సీతారం తండా మీదుగా గండిపల్లి క్రాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కుందనవారిపల్లి లో 5 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.అక్కన్నపేట మండలం మంజు నాయక్ తండా వద్ద 1.81 కొట్ల రూపాయలతో pwd రోడ్డు నుండి వయా బోజర వాగు తండా , చౌడ తండా , మంజునాయక్ తండా మీదుగా వరంగల్ బోర్డర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.బంజారా మహిళలతో కలిసి నృత్యం చేశారు. హుస్నాబాద్ మండలం హనుమాన్ నగర్ , పోతారం (ఎస్) గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ & మంచి నీటి పైప్ లైన్ నల్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.కుచనపల్లి లో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి & జడ్పీ రోడ్డు నుండి మాలపల్లి వయ కూచనపల్లి వరకు 2 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన & 5 లక్షలతో నూతనంగా నిర్మించిన ఎస్టీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. పొట్లపల్లి లో 3.95 కోట్లతో పందిల్ల స్టేజి నుండి పొట్లపల్లి మీదుగా హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. మాలపల్లి లో ఓపెన్ జిమ్ & సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. తోటపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంఖు స్థాపన & ఓపెన్ జిమ్ & సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురైన హుస్నాబాద్ గ్రామీణ ప్రాంత నియోజకవర్గానికి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా లంబాడి తండాల్లో రోడ్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు.నిన్న కొహెడ , చిగురు మామిడి,ఈరోజు అక్కన్నపేట , హుస్నాబాద్ మండలాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నామన్నారు. హుస్నాబాద్ వెనుకబడిన ప్రతి గ్రామంలో రోడ్లు సౌకర్యం కల్పిస్తామన్నారు.నియోజకవర్గంలోతాగు నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యా , వైద్యం ,ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే ప్రథమ లక్ష్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు ,రేషన్ కార్డులు భూమిలేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.. రైతులకు రైతు భరోసా అందిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గౌరవెల్లి నిర్వాసితుల సమస్యలను పరిష్కారం చేస్తామని గౌరవెల్లి ,గండిపల్లి ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,వైస్ చైర్మన్ బంక చందు, మున్సిపల్ కౌన్సిలర్లు మండల అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు,ఆర్డీవో, ఎమ్మార్వో ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గ్యాస్ సిలిండర్ పేలి ఒకరు మృతి



**నారాయణఖేడ్ జనవరి 19 (సిరి న్యూస్)** నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని నూతన మండలమైన నిజాంపేట్ మండల్ పరిధి లోని నాగధర్ గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేరి ఒక మహిళ మృతిచెందింది. గ్రామంలోని ఓ రేకుల షెడ్డులో వికలాంగురాలైన కంద ప్రేమల (40) ఒంటరి మహిళల నివసిస్తుంది. ఓ కాలు చెయ్యి పనిచేయని ప్రమీల ఒక్కతే ఆ షెడ్డులో ఉంటుంది. ఏమైందో ఏమో కానీ ఆదివారం తెల్లవారుజామున ఒక్కసారిగా పేలుడు రావడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు భహిందోళనకు గురయ్యారు. తీరా అక్కడికి వెళ్లి చూడగా షెడ్డు పేలిపోయి ఓ మహిళ మంటల్లో చిక్కుకొని సజీవ దహనం అయినట్టు గ్రామస్తులు తెలిపారు. ప్రమీల అనే మహిళ ఒక్కతే అందులో ఉంటుండగా ఆమెకు పెళ్లి కాలేదు. నా అనేవారు ఎవరు లేకపోవడంతో ఒక్కతే అందులో కాలం వెళ్లదీస్తుంది. ఈమెకు కాలు చేయి లేకపోవడంతో సిలిండర్ ముట్టియ్యడానికి అగ్గి పెట్టెను కాళ్లలో పెట్టుకొని చేయితో గీసి సిలిండర్ను ముట్టిచ్చేదని గ్రామస్తులు తెలిపారు. సిలిండర్ ఆన్ చేసి అగ్గిపెట్టె ముట్టియ్యడానికి లేట్ కావడంతో గ్యాస్ బయటికి కమ్ముకొని పేలిపోయి ఉండవచ్చని గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కారు,బైక్ ఢీ.. ఒకరు మృతి..

**రామయంపేట జనవరి 19 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా నార్సింగ్ లో మల్లన్న కమాన్ వద్ద ఆగి ఉన్న బైకును కారు ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందిన సంఘటన నార్సింగి మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ వద్ద చోటుచేసుకుంది. నిజాంపేట్ బచ్చరాజపల్లి చెందిన సురేష్ జప్తి శివునూర్ కు గ్రామానికి చెందిన ప్రసాద్ వీరిద్దరూ బైక్ పై హైదరాబాద్ వైపు వెళ్తూ నార్సింగి శివారులో ఉన్న మల్లన్న గుట్ట వడ్డెర కాలనీ వద్ద ఆగారు. రామాయంపేట నుండి అతివేగంగావస్తున్న కారు ఆగి ఉన్న బైకును ఢీకొట్టగా బైక్ వెనక కూర్చున్న సురేష్ క్రింద పడి మృతి చెందారు. గాయలైన ప్రసాదును ఆసుపత్రికి తరలించారు. నార్సింగి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సురేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# భువిపైకి దిగొచ్చిన శాటిలైట్ బెలూన్!



- ఇంటి పైకప్పు మీద పడి భారీ శబ్దం
- భయందోళనకు గురైన స్థానికులు

**నారాయణఖేడ్ జనవరి 19 (సిరి న్యూస్)**

నారాయణఖేడ్ సరిహద్దుల్లో ఉన్న కర్ణాటక - బీదర్ జిల్లాలోని స్థానిక జలసంగి గ్రామంలో తెల్లవారుజామున ఓ ఇంటి పైకప్పు మీద పడ్డ భారీ శాటిలైట్ పేలోడ్ బెలూన్ కూలింది. అందులో ఓ భారీ మెషీన్ ఉండటం, అలాగే రెడ్ లైట్ ఒకటి వెలుగుతుండటంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. అందులో ఉన్న లెటర్ ద్వారా ఆ బెలూన్‌ను టాటా ఇన్సిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్( టి ఐ ఎఫ్ ఆర్)హైదరాబాద్, నింగిలోకి వదిలినట్టు పోలీసులు గుర్తించారు. బెలూన్‌ను వాతావరణంపై అధ్యయనం కోసం విడుదల చేశారని.. దాని కారణంగా ఎలాంటి డ్యామేజ్ జరగలేదని పోలీసులు తెలిపారు.